# ఎక్కడలేనిచీకాకుకల్గిస్తున్న ఎమ్మెల్యేలనిరుద్యోగసమస్య

నెల్లూరు జిల్లాకు సంబంధించినంతవరకు శాసన సభ్యులలో నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి గట్టి ప్రయత్నమే చేస్తున్నారు. పూర్వపు రోజులలో శాసన సభ్యత్వమే పెద్ద పదవిగా పరిగణించబడేది. ప్రజలతో సన్నిహితంగా మెలగడమే రాజకీయం అన్న పాతరోజులనాటిమాట అది. అందువల్ల సీనియర్ లైన ఏకొద్దిమంది మాత్రమే మంత్రిత్వంకోసం ప్రయత్నించేవారు. మంత్రులతో, ముఖ్యమంత్రులతో సన్నిహితంగామెలగి తమతమ రాజకీయ పలుకుబడిని పెంచుకోవడానికి, తమ తమ నియోజక వర్గాల అభివృద్ధి చేసుకోవడానికి శాసన సభ్యులు ప్రయత్నించేవారు. అందువల్ల అటు మంత్రులకు, ఇటు ఎమ్మెల్యేలకు కూడా ప్రజలలో విలువ, గౌరవం వుండేవి.

ఇప్పుడా సంస్కృతికి నూకలు చెల్లిపోయాయి. ఖద్దరు చొక్కా తొడిగే ప్రతివాడికి ఎమ్మెల్యేకావాలని ఆశ; ఎమ్మెల్యే అయిన మరుక్షణం నుంచి మంత్రికావాలని ఆరాటం ; మంత్రి అయిన మూడవ రోజునుంచి ముఖ్యమంత్రి పదవిపై మక్కువ. రాజకీయ విలువలు పతనమయ్యే కొద్దీ, పదవుల ప్రామాణికత కూడా దిగజారిపోతుంది. ఏ పదవికీ అర్హత అవసరమన్నదే లేకుండా పోతున్నది. అందువల్లే ప్రతి ఎమ్మెల్యే లైటున్న కారుకోసం వెంపర్లాడుతున్నారు. ఆ

## పెంచలయ్య మనస్తాపం యానాదిరెడ్డి ఆకలికేకలు

కారులో తిరగగల్గితేనే రాజకీయం చేసినట్లు భావిస్తున్నారు. ముఖ్యమంత్రుల ప్రాణాలు తోడేస్తున్నారు.

నెల్లూరు జిల్లాలోని పదకొండుమంది ఎమ్మెల్యేలలో ఒక్క ఆల్లూరు విష్ణువర్ధనరెడ్డి తప్ప. ప్రమోషన్ కోసం తపనపడని వారేలేరు. జనార్దనరెడ్డిగారు కుంభస్థలమే కొట్టి, ముఖ్యమంత్రి అయిపోయారు. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిగారు మంత్రి పదవి ఇస్తే, కోటవాకాడు వైరాగ్యానికి తెరదించి, జనార్దనరెడ్డి కంటే సుందరాకారుడు, సుగుణసంపన్నుడు, స్నేహితుడు భూమండలమందంతావెదికినా కన్పడడని ఊరూరా చాటినన్నా తిరగడానికి సిద్ధపడ్డాడు. ప్రమాణస్వీకారోత్సవానికి పిలుపువస్తుందని ఫోన్ దగ్గరే ఏదో సామెత చెప్పినట్లు, రోజులంతరబడి కాపేసి కూర్చున్నాడు. పాపం ఆయన కోరిక తీరలేదు; జనార్దనరెడ్డిగారు తీర్చలేదు.

ఆయనకు పట్టాల్సిన అదృష్టం శ్రీ మాదాల జానకిరాంను వరించింది. జానకిరాం నిజంగా మహర్జాతకుడే! ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలిసారే మంత్రి అయ్యాడు. నూటికి పదిశాతం మందికి కూడా ఈ అవకాశం లభించదు.

జానకిరాం మంత్రిత్వం తక్కిన ఎమ్మెల్యేలలో తపనం తేనెతుట్టెను కదిలించింది. ముఖ్యమంత్రికి మనశ్శాంతిని కరువుచేసింది. జనార్దనరెడ్డి ప్రాణం

(కొరవ 6 పేజీ లో)

## నెల్లూరు మునిసిపాలిటీ వారి ప్రకటన

ROC No15913/91/వి1 30.9.91 తేది

బలగం వెంగళరావు మునిసిపల్ బిల్డింగులోని 16వ నెంబరు షాపు రూము అనిల్ కుమార్ అగర్వాలా ప్రొప్రయిటరు, సింప్‌ఎంట్రప్రైసెస్ వారు వాడుకొను చుండి బాడుగలు సక్రమముగా చెల్లించక మునిసిపాలిటీ వారికి స్వాధీనము చేయక సదరు కొట్టుకు తాళమువేసి యున్నారు. ఒరిజినల్ గుత్తదారుడు ఏలూరు రాజగోపాల్ రెడ్డి గాని మరియు అనిల్ కుమార్ అగర్వాలాగాని 10.10.1991 తేదీలోగా తక్షణమే చెల్లించవలసిన బకాయిలు పూర్తిగా చెల్లించి షాపు రూము మునిసిపాలిటీకి స్వాధీనపరచవలసినదిగా అట్లు స్వాధీనపరచని ఎడల సదరు కొట్టు తాళము పోలీసు సమక్షంలో పగులగొట్టి స్వాధీనము చేసుకొని చట్టరీత్యా చర్య తీసుకొనబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

– జి. రామనారాయణ రెడ్డి
కమీషనరు.

నిర్మల
ఇప్పుడు నిర్మల 20 పైసలు వక్కపొడి
అన్ని షాపులలో దొరుకుతుంది అడిగి తీసుకొనండి

## ఉత్తర క్రియలు



మాతండ్రి

శ్రీ నెలబల్లి జనార్దనరెడ్డి

28.9.91 తేది శనివారం స్వర్గస్థులైనారు.
వారి ఉత్తరక్రియలు
8.10.91 మంగళవారం – నిలుపు
9.10.91 బుధవారం – ఎత్తురేపు.
గూడూరులో మాస్వగృహమున
జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాము.

నెలబల్లి పార్థసారథిరెడ్డి
నెలబల్లి సతీష్ రెడ్డి

## శ్రద్ధాంజలి



నిష్కళంకుడు, నిస్వార్థపరుడు
మాకు అత్యంత అభిమానపాత్రుడు
మాసోదరుడు

శ్రీ నెలబల్లి జనార్దనరెడ్డి

28.9.91 తేది హఠాత్తుగా
స్వర్గస్థుడైనాడు. ఆయన పవిత్రాత్మకు
భగవంతుని సన్నిధిలో చిరశాంతి
కలగాలని ప్రార్థిస్తున్నాము.

నెలబల్లి సుబ్బారెడ్డి
నెలబల్లి శ్రీనివాసులు రెడ్డి



# శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం

దర్గామిట్ట– నెల్లూరు – 4.ఫోన్ : 22016

# నవరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వానము

## 8 – 10 – 91 తేది నుండి 17 – 10 –91 తేది వరకు

శ్లో॥ అంబా శాశ్వత ఆగమాది వినుతా ఆర్యా మహాదేవతా
యా పంచ ప్రణవాది రేఫజననీ యా చిత్కళామాలినీ
యా బ్రహ్మాది పిపీలికాంత జననీ యాచై జగన్మోహినీ
చిత్రూపి పరదేవతా భగవతీ శ్రీ రాజరాజేశ్వరీ ।

ఆర్యా !

సింహపురి దర్గామిట్టలో వేంచేసియుండు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవ స్థానమునందు నవరాత్రి బ్రహ్మోత్సవములు శ్రీ ప్రజాపతి సంవత్సర ఆశ్వీయుజ శుక్ల ప్రతిపత్ తేది 8.10.91 మంగళ వారము మొదలు 17.10.91 తేది గురువారం వరకు జరుగును. ప్రతిదినము ఉదయము 8.00 గంటలనుండి 12.00 గంటల వరకు విశేష నవావరణ, అష్టోత్తర, సహస్ర నామపూజలు జరుగును. కావున భక్తులు , ఉభయకర్త లెల్లరు పాల్గొని కార్యక్రమములు జయప్రదముచేసి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి కరుణాకటాక్షములకు పాత్రులగుదురని ప్రార్థించుచున్నాము.

## ఉత్సవ కార్యక్రమములు

| తేది | వారము | తిది | అలంకారము | ఉభయకర్తలు |
|---|---|---|---|---|
| 8.10.91 | మంగళవారము | పాడ్యమి | ఉదయం 9.15 గంటలకువృశ్చికలగ్నమున "కలశస్థాపన,చండీఅలంకారము | శ్రీ ఆర్. వెంకటేశ్వరరావుగారు. పోస్టల్ కాలనీ, నెల్లూరు -4. |
| 9.10.91 | బుధవారము | విదియ | భవాని అలంకారము | శ్రీ మాగుంట సుబ్బరామిరెడ్డిగారు M.P:,సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు. |
| 10.10.91 | గురువారము | తదియ | గాయత్రి అలంకారము | శ్రీ అనపల్లి అశోక్ కుమార్ రెడ్డిగారు , కోవూరు. |
| 11.10.91 | శుక్రవారము | చతుర్థి | అన్నపూర్ణఅలంకారము | శ్రీమతి దేవిరెడ్డి శైలజమ్మగారు, మద్రాసు |
| 12.10.91 | శనివారము | పంచమి | గజలక్ష్మి అలంకారము | శ్రీపి. ఓబుల్ రెడ్డిగారు,మేనేజింగ్ డైరెక్టర్,ఇండో నేషనల్‌లిమిటెడ్(నిప్పో),నెల్లూరు-4 |
| 13.10.91 | ఆదివారము | షష్ఠి | కాళికాదేవి అలంకారము | శ్రీవెన్నారెడ్డి సతీష్‌కుమార్ రెడ్డిగారు, ఇండికేర్ మెడికల్స్, నెల్లూరు. |
| 14.10.91 | సోమవారము | సప్తమి | సరస్వతి అలంకారము | శ్రీ బి. మధుసూదన రెడ్డిగారు, శ్రీమతి బి. రజినిగారు, అమెరికా |
| 15.10.91 | మంగళవారము | అష్టమి | దుర్గా అలంకారము | శ్రీ ఆర్. వెంకట్రామయ్యనాయుడుగారు, నెల్లూరు. |
| 16.10.91 | బుధవారము | నవమి | మహిషాసురమర్దని, సువాసినిపూజ | శ్రీమతి ఆనం అమ్మణ్ణమ్మగారు, నెల్లూరు. |
| 17.10.91 | గురువారము | దశమి | శ్రీ రాజరాజేశ్వరి అలంకారము, శమీపూజ,పారువేట, గ్రామోత్సవము | శ్రీబక్కా కోదండరామి రెడ్డిగారు M.L.A., నెల్లూరు. |

## ప్రత్యేక కార్యక్రమాలు

| తేది. వారము | సమయం | కార్యక్రమము | ఆర్థిక సహాయము అందజేసినవారు |
|---|---|---|---|
| 8.10.91 మంగళవారం | రాత్రి 7 గం।నుండి | శ్రీ రామప్రసాద్ కళానిలయం నెల్లూరు వారిచే శ్రీ కృష్ణసత్య అనుపౌరాణిక నాటకము. | శ్రీ ఆర్. వెంకటేశ్వర రావుగారు, పోస్టల్ కాలనీ, నెల్లూరు - 4. |
| 9.10.91 బుధవారం | రాత్రి 7 గం। నుండి | శ్రీమతి శోభారాజ్ అండ్ పార్టీ హైదరాబాదు వారిచే అన్నమాచార్య కీర్తనలు | శ్రీ మాగుంట సుబ్బరామి రెడ్డిగారు M.P:,సుధాకర్‌రెడ్డిగారు శ్రీనివాసులు రెడ్డిగారు. నెల్లూరు. |
| 10.10.91 గురువారం | రాత్రి 7 గం। నుండి | ధ్వన్యనుకరణ సామ్రాట్ శ్రీ నేరెళ్ళ వేణుమాధవ్ ( వరంగల్) గారిచే మిమిక్రీ కార్యక్రమము. | శ్రీ అనపల్లి అశోక్ కుమార్ రెడ్డిగారు,కోవూరు. |
| 11.10.91 శుక్రవారం | రాత్రి 7గం। నుండి | ప్రపంచ ప్రఖ్యాత కర్ణాటక విద్వాంసులు శ్రీమతి సరోజ మరియు శ్రీమతి లలిత ( బాంబేసిస్టర్స్) మద్రాసు వారిచే కర్ణాటక సంగీత కచేరి. | దేవస్థానము |
| 12.10.91 శనివారం | రాత్రి 7 గం। నుండి | ఇంటర్‌నేషనల్ డాన్స్ అలియన్స్ లిమిటెడ్ మద్రాసు వారిచే కృష్ణం వందే జగద్గురుం అను నృత్య నాటిక డైరెక్టెడ్ బై :- పద్మశ్రీ సుధారాణి. రఘుపతి. | శ్రీ పి ఓబుల్ రెడ్డిగారు మేనేజింగ్ డైరెక్టర్, ఇండో నేషన్ లిమిటెడ్(నిప్పో), నెల్లూరు. |
| 13.10.91 ఆదివారం | రాత్రి 7గం। నుండి | సుమధుర కళానికేతన్ బృందం విజయవాడ వారిచే " సుమధుర హాస్యవిభావరి" | శ్రీ వెన్నారెడ్డి సతీష్ కుమార్ రెడ్డిగారు. ఇండికేర్ మెడికల్స్, నెల్లూరు. |
| 14.10.91 సోమవారం | రాత్రి 7గం। నుండి | ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలకులు శ్రీ బి.వి. పట్టాభిరాం బృందం ( హైదరాబాదు) వారిచే మ్యాజిక్ షో ( ఇంద్రజాలము ) | దేవస్థానము |
| 15.10.91 మంగళవారం | రాత్రి 7 గం। నుండి | ఈలపాట చక్రవర్తి శ్రీ శివప్రసాద్ అండ్ పార్టీ హైదరాబాదు వారిచే ఈలపాట కచేరి | శ్రీ ఆర్ వెంకట్రామయ్య నాయుడు, నెల్లూరు. |
| 16.10.91 బుధవారం | రాత్రి 7 గం। నుండి | హాస్యకళా చక్రవర్తులు టి.వి. రేడియో ఆర్టిస్టులు పిట్టం బ్రదర్స్ ముమ్మిడివరం వారిచే బుర్రకథ. | దేవస్థానము |
| 17.10.91 గురువారం | రాత్రి 7గం। నుండి | అంతర్జాతీయ కళాకారులు పద్మశ్రీ యస్. రమణి అండ్ పార్టీ మద్రాసు వారిచే పిల్లన గ్రోవి ( ఫ్లూట్ ) కచేరి. | శ్రీ బక్కా కోదండరామిరెడ్డి గారు M.L.A., |

**19.10.91 తేది శనివారం మధ్యాహ్నం 12.00 గంటలకు దేవస్థానం వారిచే " అన్నదానం "**

విద్యుత్ దీపాలంకరణ : శ్రీ వాసిరెడ్డి వెంకటేశ్వర రావు అండ్ పార్టీ. కాపువీధి , నెల్లూరు. పుష్పాలంకరణ : శ్రీ జె.వెంకయ్య శ్రీ రాజరాజేశ్వరి ఫ్లవర్ స్టాల్ , దర్గామిట్ట, నెల్లూరు
బ్యాండు మేళం : శ్రీ రాచూరు రమణయ్య అండ్ పార్టీ, ముత్తరాజావారివీధి, నెల్లూరు. అలంకార సమర్పణ: యం.క్రిష్ణమాచార్యులు అండ్ సన్స్, దర్గామిట్ట , నెల్లూరు.

\- భవదీయులు -

కోడూరు వెంకటరామిరెడ్డి, చేర్మన్ వనువులేటి మాధవయ్య, బాలారత్ నరేంద్రప్రసాద్ , శ్రీమతి ఉగ్గుమూడి వసుంధరమ్మ, శ్రీమతి విటుకూరు భాగ్యలక్ష్మి, ట్రస్ట్‌బోర్డు సభ్యులు

విజ్ఞప్తి : దేవాలయమునకు విచ్చేయు భక్తులు క్రమశిక్షణతో నడుచుకొనవలయును. కానుకలు చెల్లించువారుఆఫీసులో చెల్లించి అచ్చు రశీదు పొందవలయును.

సూచిక :- దేవస్థానము వారిచే గ్రా త్సవమునందు శ్రీ సాంబశివరావు అండ్ పార్టీ తెనాలి వారిచే ప్రత్యేక బ్యాండుమరియు యస్. చిట్టిబాబు అండ్ పార్టీ బేతాళబృందము, విజయవాడ వారిచే ఛాఫధ నృత్యములు.

Edited, Printed and Published by N.Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books Pvt, Ltd, Nellore